




తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460




## పారదర్శకమైన పాలన కోసమే

# సమాచార హక్కు చట్టం




**సమాచార హక్కు చట్టం కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ.శ్రీనివాస్ రావు**

**వరంగల్ ప్రతినిధి,29 ఆగస్టు, తరంగాలు:** ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాసరావులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం 2005పై రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో పి ఐ ఓ, ఆపిలేట్ అధికారులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర సమాచార కమిషనర్లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డీసీపీలు షేక్ సలీమా, అంకిత్ కుమార్ లు పూల మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర సమాచార కమిషనర్లు పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో వారు మొక్కలు నాటారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర సమాచార హక్కుచట్టం కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాసరావులు మాట్లాడుతూ



2

## విద్యార్థులు చదువుతో పాటు

# క్రీడల్లో రాణించాలి

**జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 29,తరంగాలు :** విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లో రాణించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్) లోజాతీయ క్రీడా దినోత్సవ వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ



2

## ప్రతి పౌరుడికి మౌలిక సదుపాయాలు అందించడమే

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం



2

రూ.1 కోటి 50 లక్షల జి డబ్ల్యు ఎం సి సాధారణ నిధులతో నిర్మించబోయే బీ.టీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

## బాలల అక్రమ రవాణా,దుశ్చర్యల నివారణలో

# ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




2

## కడవెండి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి

# రూ.1 కోటి నిధులు

**హైదరాబాద్, ఆగస్టు 29,తరంగాలు :** దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలోని వానకొండయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులపై హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి



పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అధ్యక్షత వహించారు.ఆలయ అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.1 కోటి నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులతో చేపట్టబోయే పనులను కళ్యాణ మండపము, అన్నదాన సత్రం, పనులను తక్షణమే

2

# పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం

(మొదటి తరువాయి) సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని తెలిపారు. అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. ఇందులోని అంశాలపై అధికారులు సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఆర్టీఐ దరఖాస్తులు, ఫిర్యాదులు తక్కువ అందిన జిల్లాల్లో వరంగల్ జిల్లా ఒకటన్నారు. పీఐవో అధికారులు ప్రజలకు సకాలంలో పూర్తి సమాచారాన్ని అందించాలని సూచించారు. ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారం ఆలస్యం కాకుండా, చట్టంలో ఉన్న సమయపరిమితి లోపల సమాధానమివ్వాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాల నుండి 17వేల ఆర్టిఐ కేసులో పెండింగ్లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లాల పర్యటనలు చేపట్టి కేసులను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతోందని అన్నారు. పారదర్శకమైన పాలన కోసం చట్టం ఉపయోగపడాలని, ప్రజలు చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా సదుద్దేశంతో వినియోగించుకోవాలన్నారు. అధికారులు చట్టం పట్ల భయం వీడనాడి నిర్భయంగా యాక్ట్ ప్రకారం అడిగిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందజేయాలని తెలిపారు. ఆర్టిఐ చట్టాన్ని సక్రమంగా




అమలు చేస్తే అవినీతి తగ్గిపోతుందని, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. అన్ని శాఖల అధికారులు 4-1బి, సిటిజన్ చార్టర్ ను పక్కాగా అమలు చేస్తే సమస్యలు తగ్గుతాయి అన్నారు. పారదర్శకత జవాబుదారీతనంతో నిబంధనలకు లోబడి ఖచ్చితమైన సమాచారం అందించి ప్రజలకు , ప్రభుత్వానికి పౌర సమాచార అధికారులు వారధిగా నిలవాలని సూచించారు. జిల్లాస్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి అధికారులకు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యేలా అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు . ఆర్టీఐ యాక్ట్ లో 31 సెక్షన్లు 6 చాప్టార్లు ఉన్నాయని, సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్క అధికారి అవగాహన పెంచుకోవాలన్నారు. సామాన్య ప్రజలకు నిబంధనలకు లోబడి సమాచారం అందించాలని తెలిపారు. చట్టాన్ని పక్కాగా అమలు చేసేందుకు మే నెలలో కొత్త కమిషనర్లను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో గత సంవత్సరం నుండి అపరిష్కృతంగా ఉన్న ఆర్టీఐ అప్పీల్ కేసులను కలెక్టరేట్లో కమిషన్ ప్రత్యేకంగా పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్లు అధికారులకు ఆర్టిఐ యాక్ట్ పై దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సమాచార హక్కు చట్టంపై పిఐఓ, జిల్లా అధికారుల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కరణ, పెండింగ్ గురించి తెలుసుకొని, పిఐఓ, అధికారుల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కమిషనర్లను వరంగల్ ప్రఖ్యాతి గాంచిన చేనేత దర్రి బహుకరించి శాలువ, మెమొంటోలతో సన్మానించారు. జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డిసిపి షేక్ సలిమ, అంకిత్ కుమార్ లు శాలువలతో సత్కరించారు. సమావేశ అనంతరం పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులపై ఆర్టీఐ కమిషనర్లు విచారణ నిర్వహించారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డిఓలు, వివిధ శాఖల పిఐఓ లు, అప్పిలెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి మౌలిక సదుపాయాలు అందించడమే
# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే..**
**ప్రజలందరూ అభివృద్ధికి భాగస్వాములై అధికారులకు, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి**
**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**హన్మకొండ ప్రతినిధి, ఆగస్టు 29,తరంగాలు:**"ప్రతి పౌరుడికి మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని రెడ్డిపురం గ్రామంలో విజయలక్ష్మి కాలనీ నుంచి సాయి కృప కాలనీ వరకు సాయి కృప కాలనీ నుండి ఎస్సారెస్పీ కెనాల్ వరకు సుమారు రూ.1 కోటి 50 లక్షల జిడబ్ల్యుఎంసీ సాధారణ నిధులతో నిర్మించబోయే బీ.టీ రోడ్డుకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజులి శంకుస్థాపన చేశారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజు కు డివిజన్ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూగత కొన్ని సంవత్సరాలుగా రెడ్డిపురం గ్రామంలోని పలు కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు, డ్రైనేజీ సమస్యకు ఇది శాశ్వత పరిష్కారం అవుతుంది. నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాను. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి ప్రాజెక్టులు మరిన్ని తీసుకురావడానికి మీ అందరి సహకారం అవసరం. అంతటితో కాకుండా గ్రామ ప్రజల అభ్యర్థనలు, సమస్యలను పరిగణలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు అభివృద్ధికి భాగస్వాములై ముందుకు రావాలని పిలుపునిచ్చారు.. ప్రజల సౌకర్యం కోసమే ప్రభుత్వం ప్రతి ఇంటి ఎదుట మంచి రోడ్లు, డ్రైనేజ్ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తోంది. ఈ బీటీ రోడ్ పనులు పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి. అభివృద్ధి అంటే కేవలం మాటలకే పరిమితం కాకుండా, కార్యరూపంలో కనబడాలి. అందుకే రూ. కోటి 50 లక్షల నిధులతో ఈ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్నాం. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచిస్తున్నాను. ప్రజల సమస్యలు పరిష్కరించడం, వృద్ధి సాధించడమే నా ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లావుద్య రవి నాయక్, మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన సింగిలాల్, ఎనుమాముల ఏఎంసీ డైరెక్టర్ రైతు రాజు, హన్మకొండ మండల అధ్యక్షుడు మాదాసి అజయ్, డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుట్ట తిరుపతి, జవహర్ నాయక్ తో పాటు డివిజన్, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదవుతో పాటు
# క్రీడల్లో రాణించాలి



(మొదటి తరువాయి) సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల్లో క్రీడ నైపుణ్యం అధికంగా ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఎంపీ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడా కారులను ప్రోత్సహిస్తుందన్నారు. వరంగల్ లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు ఇచ్చారని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు క్రీడా పాఠశాలతోపాటు అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం మంజూరు రాబోతుందని పేర్కొన్నారు. స్పోర్ట్స్ స్కూళ్లలో పిల్లలకు అకడమిక్ విద్య అందడంతోపాటు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదిగే అవకాశాలు ఉంటాయని ఎంపీ స్పష్టం చేసారు. భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కూడా మంచి ఉద్యోగాలు పొందే ఛాన్స్ కూడా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల అక్రమ రవాణా,దుశ్చర్యల నివారణలో
# ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**వరంగల్ ప్రతినిధి,29 ఆగస్టు, తరంగాలు:** బాలలపై జరుగుతున్న అక్రమ రవాణా, దుశ్చర్యల నివారణలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బాలల రక్షణ- విద్యార్థుల సురక్షిత భవిష్యత్తు లక్ష్యంగా శుక్రవారం శంభునిపేట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ తరగతులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల నిఘా, ప్రేమతో కూడిన గమనిక విద్యార్థులను అనేక ముప్పుల నుండి రక్షించగలదని చెప్పారు. ప్రతి బాలుడు సురక్షిత వాతావరణం లో చదివే హక్కు కలిగి ఉంటాడని, శారీరక మానసిక, భావోద్వేగాల నుండి పిల్లలను రక్షించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రతి విద్యార్థికి 1098 చైల్డ్ లైన్ నెంబర్ తెలిసి ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుండి ఎలాంటి ఆహార పదార్థాలు, వస్తువులు తీసుకోకుండా అవగాహన కల్పించాలని, బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, శారీరక మానసిక హింస నుండి కాపాడాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పిల్లలను బలవంతంగా లేదా మోసం చేసి పనిచేయించడం, బాల్యవివాహాలు చేయడం, బిక్షాటన, అక్రమ దత్తత వంటి అంశాలు ఎక్కడా కనిపించిన సంబదిత హెల్ప్ లైన్ సెంటర్, పోలీస్ స్టేషన్ కు వెంటనే తెలియపరచాలని తెలిపారు. బాలల అక్రమ రవాణా నివారణకై ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు, పాఠశాలల్లో చైల్డ్ సేఫ్టీ క్లబ్బు ఏర్పాటు చేయాలన్నారు. పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ, కోఆర్డినేటర్ నాగేశ్వరరావు రిసోర్స్ పర్సన్ ఉజ్వల,ఎన్జీవోలు సురేష్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి రూ.1 కోటి నిధులు

(మొదటి తరువాయి)

ప్రారంభించి, ఆలయాన్ని భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని ఎండోమెంట్స్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ వానకొండయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం కడవెండి గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక. భక్తులు అధిక సంఖ్యలో దర్శనానికి వచ్చే దృష్ట్యా ఆలయ ప్రాంగణంలో మౌలిక వసతులను త్వరగా పూర్తి చేయాలి. రహదారి సౌకర్యాలు, దీపాలంకరణ, తాగునీటి సౌకర్యం వంటి పనులను ప్రాధాన్యతతో చేపట్టాలి అని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్స్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరైనందుకు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

### శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

# కుంకుమ పూజ







**వరంగల్, ఆగస్టు29, (తరంగాలు):** వరంగల్ జిల్లా శంభునిపేట విశ్వనాథ కాలనీ 2 లో అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులైన జాగర్లపూడి కోటయ్యశర్మ ఆధ్వర్యంలో లక్ష్మి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా మహిళలందరూ పాల్గొని భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ లో పాల్గొనడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు గన్నోజు రుక్మాచారి చారి, కమిటీ సభ్యులు అరిగిల విజేందర్,చిర్రా రాజేందర్, మల్యాల నరేందర్,కంకణాల రాజు,కర్ర రాజకుమార్, రవి, అరిగెల శంకర్,మల్యాల శ్రీనివాస్,సుధాకర్, శీను, రాజేష్,కమిటీ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### కవ్వంపల్లి రాజేశం దశదిన కార్యక్రమంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



**కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 29,తరంగాలు** :కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కపంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లతో కలిసివారి దశదిన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం కవ్వంపల్లి రాజేశం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్, ఏనుమముల ఏఎంసి డైరెక్టర్ రైతురాజు, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### నాటు వేసిన పొలాన్ని దున్నించిన

# దుండగుడు

**ఆరుకాలం కష్టపడి మడులను వేసుకున్న మహిళ పోలం మడులను చెడగొట్టిన వైనం న్యాయం చేయాలని అధికారులకు ఫిర్యాదులు**





**పర్వతగిరి,తరంగాలు (ఆగస్టు 29):** మండల కేంద్రానికి చెందిన దళిత మహిళా రైతు చీదురు వెంకటమ్మకు వారసత్వంగా పర్వతగిరి బైపాస్ రోడ్డుకు కుడివైపు అసైన్డ్ భూమి సర్వేనెంబర్ 731/3 లో మూడు ఎకరాల 27 గుంటలు ఉండగా, ప్రభుత్వం నుండి వారసత్వంగా మొదట మామ,తరువాత భర్తకు,భర్త చనిపోయిన తర్వాత నుండి తాను భూమిని సాగు చేస్తూ వచ్చానని,గతంలో అనేకసార్లు పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి ఏలాంటి సంబంధం దస్తావేజులు లేకుండా పొలం నాదంటూ పొలాన్ని దున్ననివ్వకుండా అనేకసార్లు అడ్డుకుంటే స్థానిక పోలీస్ స్టేషన్లో, యంఆర్ఓ ఆఫీస్ లో ఫిర్యాదు చేయగా కోర్టుకు వెళ్ళమని తెలిపారని, కోర్టు వెళ్ళగా కోర్టు నుండి కూడా అనుకూలంగా తీర్పు వచ్చిందని చీదురు వెంకటమ్మ తెలిపారు. బంగారం కుదువపెట్టి తను నాటువేసిన పొలాన్ని ట్రాక్టర్ తో దున్ని, పంట నష్టం కలిగించారని ట్రాక్టర్ యజమాని పై, పోలాన్ని చెడగోట్టినందున ఆ వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని, వారితో తనకు ప్రాణహాని ఉందని అధికారులను వెంకటమ్మ వేడుకుంటున్నారు.

**దర్యాప్తు చేస్తున్నాం**
**ఎమ్మార్వో వెంకటస్వామి**

మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 731 కింద అసైన్డ్ ల్యాండ్ వందల ఎకరాల్లో ఉంది. అందులో కొందరు రైతులు పంటలు పండించుకునేది వాస్తవమే. వెంకటమ్మ చేసిన ఫిర్యాదు అందింది,సంబంధిత అధికారులతో సర్వే చేయించి దర్యాప్తు చేస్తాము. నాటు వేసిన పొలాన్ని చెడగొట్టడం చాలా తప్పు,సంబంధిత అధికారులకు సిఫార్సు చేస్తున్నాను.

### దేశం గర్వించే స్థాయిలో

# క్రీడల్లో రాణించాలి

**ధ్యాన్ చంద్ క్రీడాస్ఫూర్తి దేశానికే గర్వకారణం**
**ఒలంపిక్స్ కు తెలంగాణ ప్రాతినిధ్యమివ్వాలని కోరుకుందాం**
**ఏకశిలా ఈ టెక్నో పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు**





**హన్మకొండ ప్రతినిధి, ఆగస్టు 29,తరంగాలు** : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి దేశం గర్వించే స్థాయికి ఎదగాలని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి అన్నారు. ఐనవోలు మండలం ఖమ్మం హైవే పై గల ఏకశిలా ఈ టెక్నో పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో రాణించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం 2036 ఒలింపిక్స్ కి ప్రాతినిధ్యం వహించాలని ప్రతి ఒక్కరు కోరుకోవాలని తెలిపారు. ఏకశిలా పాఠశాల నుంచి విద్యార్థులు ఒలంపిక్స్ లో పాల్గొనేలా తీర్చిదిద్దుతూ ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం పాఠశాల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ యం.డి బాబా షీల్డ్ లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ యం.డి బాబా, వైస్ ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వరంగల్ ఎంపీ కృషికి ఫలితం

**సీజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ లో ఉద్యోగుల నియమిస్తూ కేంద్రం గ్రీన్ సిగ్నల్**
**పలుమార్లు కేంద్రమంత్రిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎంపీ**
**ఎంపీ డాక్టర్ కడియం కావ్య కు కృతజ్ఞతలు తెలిపిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు**

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 29,తరంగాలు :** వరంగల్ సీజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ త్వరలోనే ప్రారంభం కానుంది. దీని కోసం చాలా కాలంగా కృషి చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రయత్నాలు ఫలించాయి. వరంగల్‌లో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు, అందులో సిబ్బంది ఏర్పాటు కోసం ఎంపీ డా.కడియం కావ్య నిరంతరం కేంద్ర మంత్రులను కలిసి పట్టుదలతో సాధించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... వరంగల్ సీజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ త్వరలోనే ప్రారంభం కానుందని అన్నారు. వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు, అందులో సిబ్బంది వెంటనే నియమించాలని కేంద్రమంత్రిని కలిసి కోరినట్లు ఎంపీ తెలియజేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం వెల్ నెస్ సెంటర్‌లో సిబ్బంది నియామకానికి ఉత్తర్వులు జారీ చేసింది . ప్రతి వెల్ నెస్ సెంటర్ లో 13 మంది ఉద్యోగులు ఉంటారని, వీరిలో డాక్టర్లు, నర్సులు, ఫార్మసిస్ట్‌లు, అటెండెంట్లు, ఇతర సిబ్బంది ఉంటారని తెలియజేసారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు చికిత్స కోసం హైదరాబాద్‌కి వెళ్ళాల్సి వచ్చేదని, ఇప్పుడు వరంగల్‌లోనే వైద్య



సదుపాయం అందుబాటులోకి రానుందని ఎంపీ స్పష్టం చేసారు. ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇది మరింత ఉపయోగపడుతుందని తెలిపారు. వరంగల్ తో పాటు దేశవ్యాప్తంగా కొత్తగా 22 సీజిహెచ్ఎస్ వెల్‌నెస్ ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకోసం మొత్తం 286 పోస్టులు గాను మొదటి దశలో 88 పోస్టులకు మంజూరు ఇవ్వడం జరిగింది.

# దళితరత్న రౌతు రమేష్ జీవిత ప్రస్థానం



**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 29,(తరంగాలు)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇసిపేట గ్రామంలోని రైతు మధునమ్మ కీర్తిశేషులు రౌతు మనోహర్ ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, స్వాతంత్ర సమరయోధులకు 1964 లో జన్మించిన రౌతు రమేష్ కుమార్ అంచలంచెలుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకోగలిగారు. విద్యాభ్యాసంలో ఒకటో తరగతి నుంచి మూడో తరగతి వరకు నుండి నాలుగవ తరగతి నుంచి పదవ తరగతి వరకు శాయంపేటలో విద్యను అభ్యసించారు.తన మేనమామ ఇంటి ఆనందం టీచర్ పర్యవేక్షణలో విద్యసుకొని సాగించారు. పరకాల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించిన అనంతరం హనుమకొండలోని సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో బిఎ తదుపరి ఐటిఐ లో ఎలక్ట్రికల్ కోర్సును వరంగల్లో పూర్తి చేశారు.అనంతరం 1985 సంవత్సరంలో పరకాల లోని ప్రకాష్ భవన్లో ప్రమీల తో వివాహం జరిగింది.రమేష్ కుమార్ గారికి రౌత్ అరుణ్ క్రాంతి కుమార్ న్యాయవాది, రౌత్ వరుణ్ సాయికుమార్ అను ఇద్దరు కుమారులు కలరు చదువుకునే రోజుల్లోనే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ పరకాల డివిజన్ అధ్యక్షులుగా 1980 22 సీరియల్ లో పనిచేశారు.జిల్లా సమైక్య సభ్యునిగా పనిచేశారు. తదుపరి జిల్లా ఉపాధ్యక్షుడిగా 82 నుండి 85 వరకు కొనసాగారు.అదే సమయంలో ఈనాడు ఉదయం కృష్ణ పత్రికలలో జర్నలిస్టుగా పనిచేశారు అనంతరం 1993 వ సంవత్సరంలో ఏపీ ఎస్ ఈ బి సంస్థలో హెల్పర్ గా ఉద్యోగ ప్రస్థానం మొదలైంది తొలుత హసన్పర్తి మండలం జయగిరి గ్రామంలో 2000 సంవత్సరం వరకు పనిచేసిన అనంతరం 2000 నుండి 2005 వరకు గోపాల్పూర్ లో పనిచేశారు. 2005ల సంవత్సరంలో లైన్మెన్ గా పదోన్నతి పొంది పెద్దాపూర్ గ్రామంలో ఆత్మకూరు సెక్షన్లో పనిచేశారు అనంతరం 2009లో ఏనుగల్లులో లైన్ వేలుగా విధులు నిర్వర్తిస్తూ పదోన్నతి పై లైన్ ఇన్స్పెక్టర్గా దామెర సెక్షన్కు వెళ్లారు.తిరిగి చౌటుపల్లి ఎల్లాపూర్ నాగారంలో విధులు నిర్వహించి మొత్తంగా విద్యుత్ సంస్థలో 33 సంవత్సరాల వృత్తి జీవితం గడిపారు. అంతేకాకుండా కార్మిక నాయకునిగా కూడా ఏపీ ఎస్ఈబీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లో జిల్లా ఉపాధ్యక్షుడిగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జిల్లా అధ్యక్షునిగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా,రాష్ట్ర ఉపాధ్యక్షునిగా 26 సంవత్సరాలు పని చేశారు తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లో ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ప్రజా సంఘాలలో తనదైన పాత్ర నిర్వర్తించారు.అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి దళిత సేన జిల్లా ప్రధాన కార్యదర్శి దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షునిగా 12 సంవత్సరాల పాటు నాలుగుసార్లు ఇప్పటికీ కొనసాగుతున్నారు.ఈ సేవలకు గాను అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు 2010లో మహాత్మా జ్యోతిరావు పూలే ఫెలోషిప్ అవార్డు 2011లో దళిత రత్న అవార్డు 2013లో సాంఘిక సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో పొందినారు.



# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**చెన్నారావుపేట ఆగస్టు 29 (తరంగాలు)** చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల యందు తెలుగు భాషా దినోత్సవం జరిగినది. ఏ ఇతర భాషలు నేర్చుకోవడానికైనా ముందుగా తెలుగు నేర్చుకోవడం వలన ఇతర భాషలు సులభంగా అర్థం చేసుకోవడం జరుగుతుంది. మధురమైన తెలుగు భాష మన సంపద అటువంటి భాషను ప్రతి ఒక్కరూ గౌరవించడం ద్వారా మన తెలుగు భాషను ప్రతిష్టవంతంగా ఉంచుకోవడం జరుగుతుంది. అందువలన మన తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉంది. పర భాష వ్యామమంతో తెలుగు భాషను మనం మరవకూడదు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పత్తి నరసింహారెడ్డి, కుమారస్వామి, సునీత, విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

**విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో**

# చురుగ్గా పాల్గొనాలి

**చెన్నారావుపేట ఎంఈఓ బైరి సరళ.**





**చెన్నారావుపేట ఆగస్టు 29 (తరంగాలు)** చెన్నారావుపేట మండలం తెలంగాణ మోడల్ స్కూల్ మరియు కాలేజ్ అమీనాబాద్ లో మండల స్థాయి కళా ఉత్సవం పోటీలుఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈకార్యక్రమంలోమండలంలోని 9 నుండి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు చిత్రలేఖనం, మూకాభినయం,జానపదనృత్యం, వాద్యకళలు, గానం, స్కిట్, 2డి మరియు 3డి పెయింటింగ్ తదితర విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. చెన్నారావుపేట మండల స్థాయి కళా ఉత్సవ పోటీలకు టీజీఎంఎస్అమీనాబాద్ ప్రిన్సిపాల్ చిట్టాజ్యోతి అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి బైరి సరళ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ %-% “ కళా ఉత్సవాలు విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు, మన సంస్కృతి%-%సంప్రదాయాలను కాపాడటానికి దోహదపడతాయి” అనిపేర్కొన్నారు.గెలుపుఓటములను సమానంగా స్వీకరించాలని, మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులుజిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభను చూపాలని కోరారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. చెన్నారావుపేట మండల స్థాయి కళా ఉత్సవం పోటీలలో విజేతలు వీరే.మూకాభినయం:: డి. తిరుపతి టీజీ ఎంఎస్ అమీనాబాద్.డప్పు వాయిద్యం: ఎం అంజి జడ్పీహెచ్ఎస్ ఉప్పరపల్లి. షార్ట్ ప్లే స్కిట్: తేజస్వి గ్రూప్ కేజీబీవీ చెన్నారావుపేటకథలు చెప్పడం: సన టీజీ ఎంఎస్ అమీనాబాద్ బృంద గానం: సుప్రజా గ్రూప్ టిజి ఎం ఎస్ అమీనాబాద్ సోలో సాంగ్: అశ్విని టీజీఎమ్ఎస్ అమీనాబాద్ క్లాసికల్ డాన్స్: కళ్లెపు హరిప్రియ జడ్పీహెచ్ఎస్ ఉప్పరపల్లి బృంద నృత్యం: వైష్ణవి గ్రూప్ కేజీబీవీ చెన్నారావుపేట 3డి పెయింటింగ్: ఎం. అఖిల టీజీ ఎంఎస్ అమీనాబాద్ 2డి పెయింటింగ్: ఎండి.అయేషా టీజీ ఎంఎస్ అమీనాబాద్ విజువల్ ఆర్ట్స్: విఘ్నేశ్వరా చారి జెడ్పిహెచ్ఎస్ ఉప్పరపల్లిమండల స్థాయి విజేతలందరూ జిల్లా స్థాయిలో జరిగే కళా ఉత్సవం పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఎంఈఓ సరళ కోరారు. ఈ కార్యక్రమంలో జడ్జిలుగా నల్లతీగల యాకయ్య పి జి టి,టి జి ఎం ఎస్ అమీనాబాద్, లెంకాలపల్లి మొగిలి స్కూల్ అసిస్టెంట్ తెలుగు, జడ్పిహెచ్ఎస్ ఉప్పరపల్లి, తేజస్విని కేజీబీవీ చెన్నారావుపేట వ్యవహరించారు. ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఎస్ జి ఎఫ్ ఐ జోనల్ కన్వీనర్ మరియు ఉప్పరపల్లి వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న,పిన్నింటి బాలాజీ రావు, రాజు,రాము పాల్గొన్నారు. వ్యాఖ్యాతగా సిలువేరు మహేందర్ వ్యవహరించారు